బలగం
BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ గురువారం 22 జనవరి 2026 | www.balagamtv.com | పేజీలు 4

## ఎన్నికల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలకు జరగబోయే రెండో సాధారణ ఎన్నికల ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని పలు జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై బుధవారం ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్, వరంగల్ జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుర్తించిన పోలింగ్ స్టేషన్ల వారీగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్స్‌ల తరలింపునకు సంబంధించి రవాణా తదితర అంశాలపై వారికి పలు సూచనలు చేశారు. టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్లను మ్యాపింగ్ చేయడంపై దిశానిర్దేశం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్, 23న రంగారెడ్డి, మేడ్చల్, ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనుంది

### హైదరాబాద్‌లో ప్రతి ఏడాది

# డబ్ల్యూఈఎఫ్ ఫాలో-అప్ సదస్సు



- సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదనకు అంతర్జాతీయ మద్దతు
- దావోస్ వేదికగా భారీ పెట్టుబడులు, కీలక ఒప్పందాలు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ప్రతి ఏడాది జూలై లేదా ఆగస్టులో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలో-అప్ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దావోస్?లో జరిగిన 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో ఈ ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. పెట్టుబడులు, వ్యాపార--వాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని పేర్కొన్న సీఎం, వేగంగా మారుతున్న ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో నిర్ణయాలు త్వరగా అమలయ్యేలా మధ్యకాల సమావేశాలు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్?లో వార్షిక ఔజుఖీ ఫాలో-అప్ ఫోరం నిర్వహించాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రతినిధులకు సూచించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ఈసారి దావోస్‌కు కేవలం ఎంవోయూల కోసమే కాకుండా, తెలంగాణ రైజింగ్ విజన్, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ప్రపంచానికి తెలియజేయడానికి వచ్చామని తెలిపారు.

హైదరాబాద్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని సీఎం పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవనం, రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు నైట్ టైమ్ ఎకానమీపై దృష్టి సారిస్తామని చెప్పారు. దేశంలోనే 24 గంటలు చురుకుగా పనిచేసే తొలి నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని, ఇందులో 50 శాతానికి పైగా గ్రీన్ కవర్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, తెలంగాణ-ఇాక్మీ ఇన్నోవేషన్ హబ్ , నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026--30ను ఆవిష్కరించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ మెట్రో విస్తరణ, చెరువుల పునరుజ్జీవనం, క్యూయర్--ప్యూర్--రేర్ ఆర్థిక జోన్ల ప్రణాళికలను వివరించారు.

**సర్గాడ్, బ్లైజ్, లోరియల్ సంస్థలతో కీలక ఒప్పందాలు**

అమెరికాకు చెందిన సర్గాడ్ సంస్థ తెలంగాణలో విమానాల నిర్వహణ, మరమ్మత్తులు, పునరుద్ధరణ కేంద్రం ఏర్పాటు చేయనుంది. రాబోయే 3--5 ఏళ్లలో దశలవారీగా రూ.1,000 కోట్ల పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. వరంగల్, ఆదిలాబాద్‌లలో ప్రతిపాదిత విమానాశ్రయాల సమీపంలో వీక్షణ కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో ఏఐ, డేటా సెంటర్లు, సెమీకండక్టర్ల రంగాల్లో అవగాహన ఒప్పందం కుదిరింది. తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దడం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యానికి కీలకమని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్?లో ఉన్న బ్లైజ్ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు.

ప్రపంచంలోనే తొలి బ్యూటీ-టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. ఈ కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్?లో ప్రారంభించనుంది. డిజిటల్ ట్రాన్స్?ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుందని లోరియల్ సీఈఓ నికోలస్ హియెరోనిమస్ తెలిపారు.

**క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్‌లో కొత్త దిశ**

స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ సుమారు రూ.6,000 కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్?పై ఆసక్తి వ్యక్తం చేసింది. 2047 నాటికి నెట్-జీరో లక్ష్యాన్ని సాధించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని సీఎం స్పష్టం చేశారు.

అదే సమయంలో నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026--30ను ఆవిష్కరించారు. 2030 నాటికి తెలంగాణను ప్రపంచ టాప్--3 లైఫ్ సైన్సెస్ హబ్?లలో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ పాలసీ రూపొందించారు. నాలుగేళ్లలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల సృష్టే లక్ష్యమని తెలిపారు.

## సరిహద్దులో పాక్ కాల్పులు

- ఎదురుదాడి చేసిన భారత సైన్యం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా, కేరన్ సెక్టార్లో మంగళవారం రాత్రి పాకిస్తాన్ సైన్యం భారత సరిహద్దుపై రెండు రౌండ్ల కాల్పులు నిర్వహించింది. వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం ఎదురుదాడికి దిగడంతో పాక్ వైపు ఆర్మీ ముడిచింది. ఈ ప్రాంతంలో భద్రతను మరింత పెంచేందుకు 6 రాష్ట్రీయ రైఫిల్స్ సిబ్బంది రాత్రిపూట హై టెక్నాలజీ సీసీ కెమెరాలను అమర్చుతున్నారు. శత్రువులు చొచ్చుకొచ్చే అవకాశం ఉన్న బ్లైండ్ స్పాట్స్‌లో వీటిని ఏర్పాటు చేస్తున్న సమయంలో పాక్ తేలికపాటి ఆయుధాలతో కాల్పులు జరిపింది. ఈ కాల్పులు సీసీ కెమెరాలను అడ్డుకోవడానికి ఉద్దేశించబడినట్లు తెలుస్తోంది. భారత సైన్యం తక్షణమే ధీటుగా స్పందించగా, పాక్ వైపు సింగిల్ షాట్స్ కాల్పులకు మాత్రమే దిగింది. రక్షణ అధికారులు ప్రకటించినట్లు, ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హానీ జరగలేదు. ప్రాంతం చాలా దట్టమైన అటవీ భూభాగంలో ఉండటంతో, భారత సైన్యం కార్డన్ సెర్చ్ ఆపరేషన్లను ప్రారంభించింది. రాబోయే రిపబ్లిక్ డే దృష్టిలో ఉంచుకుని భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయబడ్డాయి.

## పాక్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టే శక్తి మనకుంది

- ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

శత్రు దేశం పాకిస్తాన్‌ను మోకాళ్లపై కూర్చోబెట్టే సత్తా భారతదేశానికి ఉందని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లోని అనేక కీలక ప్రదేశాలపై ఒకేసారి, కొన్ని గంటల్లోనే దాడులు చేసి పూర్తిగా ధ్వంసం చేయగల సామర్థ్యం ఇండియన్ ఎయిర్ ఫోర్స్?కు ఉందని తెలిపారు. బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, భారత సైనిక శక్తి మరియు ఎయిర్ ఫోర్స్ సామర్థ్యాలపై వివరంగా మాట్లాడారు. భారత్ బలమైన దేశంగా ఎదగాలంటే సైన్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అన్ని రంగాల్లో నిరంతరం బలపడుతోందని పేర్కొన్నారు.

యుద్ధ సమయంలో ప్రజలను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఉగ్రవాదులను నిర్మూలించడం, వారి స్థావరాలను ధ్వంసం చేయడం, ఒకేసారి వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించడం వంటి క్లిష్టమైన ఆపరేషన్లను నిర్వహించే సామర్థ్యం మన ఎయిర్ ఫోర్స్?కు ఉందని చెప్పారు. ఈ దిశగా ఇప్పటికే అనేక పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలు కూడా సైనికంగా బలహీనంగా ఉంటే ఆక్రమణలకు గురైన సందర్భాలు చరిత్రలో ఉన్నాయని ఏపీ సింగ్ గుర్తు చేశారు. కేవలం ఆర్థిక అభివృద్ధితోనే దేశ సమగ్రతను కాపాడుకోలేమని, అందుకు బలమైన సైనిక శక్తి తప్పనిసరిగా అవసరమని ఆయన స్పష్టం చేశారు.

## విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ధర్మపురిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

'అభివృద్ధి అంటే కేవలం ఆకాశహర్మ్యాల భవనాల నిర్మాణం కాదు.. సామాన్యుడి జీవితంలో గుణాత్మకమైన మార్పు రావడం.. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందడం' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి సుమారు రూ.236.5 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా.. ధర్మపురిలో రూ.200 కోట్లతో పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దశాబ్దాలుగా సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో శాశ్వత భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. జగిత్యాల జిల్లా అభివృద్ధికి కొత్త ప్రణాళికలతో ముందుకు సాగుతోందని వివరిం చారు. ఒకే ప్రాంగణంలో అంతర్జాతీయ స్థాయి వసతులు, డిజిటల్ ల్యాబ్స్, క్రీడా మైదానాలు, డైనింగ్ సదుపాయాలు ఉంటాయని, ఇది పేద పిల్లల భవిష్యత్‌ను మారుస్తుందని తెలిపారు.

వసతి లేక చదువుకు దూరమవుతున్న దళిత విద్యార్థుల కోసం రూ.2 కోట్లతో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని నిర్మించ నున్నట్లు చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత నిస్తూ, కలుషిత నీటి సమస్యను పరిష్కరించ డానికి రూ.24.5 కోట్లతో ఎస్టీపీ (శుద్ధ తాగునీటి కేంద్రం) ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు మిగితా 2వ పేజీలో

## సింగరేణిని బంగారుబాతులా వాడుతున్న కాంగ్రెస్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణకు గుండెలాంటి సింగరేణి ఇప్పుడు అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిని "బంగారుబాతులా" కాంగ్రెస్ వాడుతున్నారని, తెలంగాణ విద్యుత్ సంస్థలకు బొగ్గు అందించేందుకు కేంద్రం నైనీ కోల్ బ్లాక్?ను కేటాయించిందని, అన్ని అనుమతులు కూడా కేంద్రం ఇచ్చిందని ఆయన తెలిపారు. కానీ, టెండర్లు పూర్తి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయలేదని, టెండర్లు రద్దు చేయడం సింగరేణికి అన్యాయం అని కిషన్?రెడ్డి మండిపడ్డారు. సైట్ విజిట్?లో సింగరేణి సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన ఏర్పాటుకు ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సింగరేణిని "రాజకీయ ప్రయోగశాల"గా మార్చి, నచ్చినవారికి మాత్రమే సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతోందని ఆరోపించారు.

కిషన్‌రెడ్డి రాష్ట్రం పెత్తనం చెల్లిస్తుంది, కేంద్రం వాటాకు 49% మాత్రమే కలిగి ఉందని పేర్కొన్నారు. ఏడుగురు డైరెక్టర్లలో కేంద్రం నుండి ఇద్దరు మాత్రమే ఉన్నారని, సీ ఎండీ నియామకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నారని తెలిపారు. సింగరేణి ఉద్యోగుల చెమట, రక్తాన్ని దోచుకుంటూ రాజకీయ జోక్యంగా వ్యవహరిస్తున్నారని, సీబీఐ దర్యాప్తు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి మరోసారి ఎత్తిచూపిన అంశం, గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ సింగరేణి వ్యవస్థను దుశ్చరిత్రలోకి నెట్టడం, అక్రమ లావాదేవీలు, తెరవెనుక ఒప్పందాలతో సంస్థ భవిష్యత్?ను ప్రమాదంలో పడేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే కేంద్రం దర్యాప్తుకు సిద్ధమని, సింగరేణికి ?47,000 కోట్ల బకాయిలు చెల్లించాలని, బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక, సింగరేణి బొగ్గు నాణ్యత తక్కువగా ఉందని, బొగ్గును చాలా రాష్ట్రాలు వద్దంటున్నాయని, సింగరేణి భవిష్యత్ ఉనికే ప్రమాదంలో ఉందని కిషన్?రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి చర్యలు తీసుకుంటే కేంద్రం కూడా మద్దతు ఇస్తుందని స్పష్టముగా చెప్పారు.

## మేడారంలో ఘనంగా మండ మెలిగే పండుగ



**బలగం టీవి, మేడారం**

ఆదివాసీ ఆరాధ్య దైవాలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు వెలసిన గ్రామాల్లో బుధవారం మండ మెలిగే పండుగను ఘనంగా నిర్వహించారు. వారికి పూజారు లు పూజలు చేసి మహ జాతర ఆరంభానికి శ్రీకారం చుట్టారు. మేడారం మహ జాతరకు వారంరోజులు ముందుగా ఆయా దేవతల వంశీయులు, పూజారులు గిరిజన సంస్కృతి, ఆచార, సంప్రదాయాల వ్యవహారాలతో మండ మెలిగే పండుగను నిర్వహిం చడం ఆనవాయితీ. సమ్మక్క వెలిసిన మేడారంలో సారలమ్మ కొలువైన కన్నెపల్లిలో, పగిడిద్దరాజు, గోవిందరాజులు వెలసిన మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పోనుగొండ్ల కామారం, ములుగు జిల్లా ఏటూరు నాగారం మం డలం కొండాయి తదితర గ్రామాల్లో ఆయా దేవతల పూజారు లు బుధవారం ఉదయమే ఆలయాలను, దేవేరుల వస్తు సామగ్రిని శుభ్ర పరిచారు. అమ్మ వార్ల గద్దెలను, దేవాలయాలను.. మహిళలు ముగ్గులతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం డోలు వాయిద్యాలు, డప్పు చప్పులతో గ్రామ దేవతలకు, బోడ్రాయిల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం గ్రామాల చివరన బూరుగు స్తంభాలు నాటి నిమ్మ కాయ లు, మిరపకాయలు, అనప కాయలతో మామిడి తోరణాలు కట్టారు. రాత్రి వేళ మేడారంలో అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి గురువారం వేకువ జాము వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జాగరణ చేశారు. ఈ సమయంలో దర్శనాలు నిలిపి వేశారు. గురువారం నుంచి మహ జాతర ప్రారంభమైనట్టు శుభ సంకేతాలు వెలువడ్డాయి. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో సమ్మక్క పండుగలు ఘనంగా నిర్వహిస్తారు. 28 నుంచి 31వరకు మేడారం జాతర కుంభ మేళాగా జరగనున్నది. బుధవారం ఆయా గ్రామాల్లో జరిగిన మండ మెలిగే పూజా కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన వంశస్థులు, కొక్కెర, మల్లెల, దోబె, చందా వంశీలతోపాటు దెబ్బ గట్ల, పెనక పూజారులు పాల్గొన్నారు. మేడారంలో జరిగిన కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన మునేందర్, కొక్కెర కృష్ణయ్య, దోబె నాగేశ్వరరావు, మల్లెల పూర్ణ, సిద్ధబోయిన మహేష్, నితిన్, వసంతరావు, స్వామి, సురేందర్, పీరీల వెంకన్న, కుర్సం రవి, కొక్కెర రమేష్ ,రానా రమేష్‌తోపాటు కులపెద్దలు, గ్రామస్తులు, యువ తీ యువకులు, గ్రామ ఆడబిడ్డలు పాల్గొన్నారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఈ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించారు.

## బంగారం--వెండి ధరలు మరోసారి రికార్డులు...



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

భారతీయ బులియన్ మార్కెట్లలో బంగారం--వెండి ధరలు మరోసారి రికార్డుల వద్దకు చేరాయి. బుధవారం, న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షలుకి ఎగిసి, నిన్నటి ధరతో పోలిస్తే రూ.6,500 లేదా 4.24 శాతం పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9% స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం రూ.1.56 లక్షలుకి చేరగా, రికార్డుల వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలో యుద్ధ మేఘాలు మళ్లీ కమ్ముకున్న కారణంగా, ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన వెండి వైపు మళ్లించారు. ఫలితంగా, కిలో వెండి ధర ఏకంగా రూ.11,300 ఎగబాకి రూ.3.34 లక్షలుకు చేరింది. విశ్లేషకుల ప్రకారం, అంతర్జాతీయ డిమాండ్, భౌతిక లోహాల కొరత, మరియు ఆర్థిక అస్థిరతలు ధరలు పెరగడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి

## కేంద్ర మంత్రి వ్యాఖ్యలు ఆశ్చర్యకరం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్: సింగరేణి బొగ్గు గనుల టెండర్ల కుంభకోణంపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పందించిన తీరు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్కామ్?లో ప్రధాన దోషిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకొచ్చి సీబీఐ విచారణ కోరితేనే కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్న కేంద్ర మంత్రి వ్యాఖ్యలు దివాళాకోరు విధానానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. అక్రమ పద్ధతిలో టెండర్లు కట్టబెట్టిన ముఖ్యమంత్రి తానే సీబీఐ విచారణకు సిఫారసు చేయాలన్న వాదన మూర్ఖత్వానికి పరాకాష్ఠ కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. పట్టపగలు దోపిడీ చేసిన వ్యక్తి స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తనపై విచారణ జరపాలని కోరతాడా అని వ్యాఖ్యానిస్తూ, కేంద్ర మంత్రి చేసిన వాదన ఆశ్చర్యకరమని అన్నారు. మిగితా 2వ పేజీలో



## గనుల వేలం, కేటాయింపుల ప్రక్రియలో ప్రభుత్వం పారదర్శకత

- మంత్రి పొన్నం ప్రభాకర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

సింగరేణి గనుల కేటాయింపుల విషయంలో గత కొన్ని రోజుల్లో బీఆరఎ స్ నేతలు చేసిన విమర్శలను తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. హరీష్ రావు, కేటీఆర్ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదారి పట్టించడానికి మాత్రమే ఈ వ్యాఖ్యలు వచ్చినట్లు మంత్రి తెలిపారు. గనుల వేలం, కేటాయింపుల ప్రక్రియలో ప్రభుత్వం పారదర్శకతను పూర్తిగా పాటిస్తుంది. రాజకీయ లబ్ధి కోసం సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీయరాదు అని ఆయన హెచ్చరించారు. 2014 నుంచి 2026 వరకు జరిగిన గనుల కేటాయింపులపై పూర్తి ఎంక్వైరీకి సిద్ధంగా ఉన్నామని, తప్పులు ఎక్కడ జరిగాయో, ఏ ఒప్పందాలు జరిగాయో బయటకు తేవడం ద్వారా నిజాలు వెలుగులోకి వస్తాయని మంత్రి ప్రతిపక్షాలకు సవాల్ విసరారు. అంతేకాక, బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు లోపాయికారీ ఒప్పందాలు చేస్తున్నాయని, కేంద్రంలోని బీజేపీతో కలిసి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన శిక్ష చూపుతారని, గతంలో చేసిన తప్పులకే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయినా ప్రతిపక్ష నేతల్లో మార్పు రాకపోవడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు.

## స్విస్ వాడ్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

- తెలంగాణ--స్విట్జర్లాండ్ రాష్ట్రాల మధ్య సహకారంపై చర్చలు



**బలగం టీవి, దావోస్**

ప్రపంచ ఆర్థిక వేదిక -2026 వార్షిక సదస్సు సందర్భంగా దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో సమావేశమయ్యారు. భారత్-స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో తెలంగాణ-వాడ్ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం విస్తరించడంపై ఇరు నేతలు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్--2047 విజన్?ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్?లో ప్రపంచంలోనే తొలిసారిగా స్విస్ మాల్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ముందుంచగా, స్విస్ బృందం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఈ మాల్ ద్వారా స్విస్ ఉత్పత్తులు, సంస్కృతి, వ్యాపార అవకాశాలకు వేదికగా హైదరాబాద్?ను తీర్చిదిద్దాలన్న ఆలోచనపై చర్చ జరిగింది.

ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ క్రీడాకారులే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా ప్రత్యేకంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాల కల్పనలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయపడ్డారు. అలాగే సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాలతో పాటు హాస్పిటాలిటీ మేనేజ్?మెంట్, క్రీడల విభాగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు. రిటైల్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ జరగగా, మహిళా సాధికారతకు సంబంధించిన స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ప్రత్యేక ఆసక్తి కనబరిచింది.

పరస్పర సహకార అంశాలను మరింత లోతుగా పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ ప్రతినిధుల బృందం హైదరాబాద్?లో పర్యటిస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మొరెట్ తెలిపారు.

## టాటా చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

- తెలంగాణ రైజింగ్ 2047పై కీలక చర్చలు




**బలగం టీవి, దావోస్**

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి టాటా గ్రూప్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం, పలు రంగాల్లో టాటా గ్రూప్ సేవల విస్తరణ అంశాలపై ఇరు నేతల మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్--2047తో పాటు రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, ప్రభుత్వం అమలు చేస్తున్న దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను ముఖ్యమంత్రి చంద్రశేఖరన్‌కు వివరించారు. కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, పటిష్టమైన విధానాలు, భవిష్యత్ దృష్టితో తెలంగాణ ముందుకు సాగుతున్న తీరు ప్రశంసనీయమని చంద్రశేఖరన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీసుకుంటున్న ప్రణాళికాబద్ధమైన నిర్ణయాలను ఆయన అభినందించారు.

హైదరాబాద్‌లోని ప్రధాన స్టేడియాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి ప్రస్తావించగా, దీనికి చంద్రశేఖరన్ సానుకూలంగా స్పందించారు. స్టేడియాల అభివృద్ధిలో ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు టాటా గ్రూప్ సిద్ధంగా ఉందని తెలిపారు. దేశంలోని క్రీడాప్రతిభకు తగిన మౌలిక సదుపాయాలు అవసరమని ఇరు నేతలు అభిప్రాయపడ్డారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్ పతకాలు సాధించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టామని సీఎం పేర్కొన్నారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్నట్లు, అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ సెంటర్లుగా అభివృద్ధి చేసే ప్రణాళికలను సీఎం వివరించారు. ఆనంద్ మహీంద్రా సారథ్యంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై టాటా గ్రూప్ చైర్మన్ ప్రత్యేక ఆసక్తి చూపారు. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో టాటా గ్రూప్?కు ఉన్న అనుభవాన్ని గుర్తు చేస్తూ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రాలైన మేడారం, వేములవాడ, భద్రాచలం ప్రాంతాల్లో హోటళ్ల ఏర్పాటుకు టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. శ్రీశైలం రహదారి వెంబడి అంతర్జాతీయ స్థాయి రిసార్ట్ ఏర్పాటుపై సానుకూలంగా స్పందించింది. అదేవిధంగా ఏఐ డేటా సెంటర్లు, సెమీకండక్టర్, ఈవీ తయారీ రంగాల్లో కొత్త పరిశ్రమల స్థాపనపై కూడా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కుటుంబం ఆత్మహత్యాయత్నం

**ఒకరు మృతి, చికిత్స పొందుతున్న ముగ్గురు..**

**బలగం టీవీ, హైదరాబాద్**

ఆర్థిక ఇబ్బందులు తాళలేక కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషాద సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. సీఐ బి.వెంకటేశం తెలిపిన విరాల ప్రకారం ఏపీ చిత్తూరు జిల్లా మదనపల్లె పట్టణ ప్రాంతానికి చెందిన సతీష్ కుమార్ సివిల్ కాంట్రాక్టర్. కొన్నేండ్ల క్రితం నగరానికి వచ్చి ఆల్విన్ కాలనీ సమీపంలోని విజయనగర్ కాలనీలో భార్య ఆమని, కుమారుడు నితిష్ కుమార్, కుమార్తె శ్రీ జావళి(18)తో నివాసముంటున్నాడు.ఇదిలా ఉండగా సతీష్ గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. తీవ్ర మనస్థాపానికి గురైన అతను కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. రెండు రోజుల క్రితం పుట్టుకతో వికలాంగులైన కుమార్తెను చంపేశారు. మిగితా ముగ్గురూ బుధవారం చేతులు కోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. ఈ విషయాన్ని నితీశ్ తన స్నేహితుడు భాస్కర్‌కు సమాచారం అందించాడు. దాంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న ముగ్గురిని స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా వారు చికిత్స పొందుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రిటైర్మెంట్ ప్రకటించిన సునీతా విలియమ్స్

- **27 ఏళ్ల చరిత్రాత్మక అంతరిక్ష ప్రయాణానికి ముగింపు!**

**బలగం టీవీ, న్యూఢిల్లీ:**



అంతరిక్ష పరిశోధన రంగంలో తనకంటూ ఒక చెరగని ముద్ర వేసిన భారత సంతతి వీరవనిత, నాసా స్టార్ వ్యోమగామి సునీతా విలియమ్స్ (60) కీలక నిర్ణయం తీసుకున్నారు. దాదాపు మూడు దశాబ్దాల పాటు నాసాలో అసాధారణమైన సేవలు అందించిన ఆమె, పదవీ విరమణ చేస్తున్నట్లు ప్రకటించారు. గతేడాది డిసెంబర్ 27, 2025 నుంచే ఈ రిటైర్మెంట్ అమల్లోకి వచ్చిందని నాసా అధికారికంగా ధ్రువీకరించింది. 1998లో నాసాకు ఎంపికైన సునీత, తన 27 ఏళ్ల కెరీర్?లో ఎన్నో అరుదైన మైలురాళ్లను అధిగమించారు:

మొత్తం మూడు అంతరిక్ష యాత్రల ద్వారా ఆమె కక్ష్యలో 608 రోజులు గడిపారు. నాసా చరిత్రలో అత్యధిక కాలం అంతరిక్షంలో ఉన్న వ్యోమగాముల్లో ఆమె రెండో స్థానంలో నిలిచారు. మొత్తం 9 సార్లు అంతరిక్షంలో నడిచిన (హాజుఖుషవఖుశ్రీస) ఆమె, మహిళా వ్యోమగాముల్లో అత్యధిక సమయం (62 గంటల 6 నిమిషాలు) స్పేస్ వాక్ చేసిన రికార్డును సొంతం చేసుకున్నారు. అంతరిక్షంలోనే మారథాన్ పూర్తి చేసిన మొదటి వ్యక్తిగా సునీత చరిత్ర సృష్టించారు. ఆమె కెరీర్‌లో చివరి మిషన్ అత్యంత సాహసోపేతంగా సాగింది. 2024 జూన్?లో బోయింగ్ స్టార్?లైనర్ ద్వారా కేవలం 10 రోజుల పర్యటన కోసం వెళ్లిన ఆమె, సాంకేతిక లోపాల వల్ల 286 రోజులు అక్కడే ఉండాల్సి వచ్చింది. ఎట్టకేలకు మార్చి 2025లో స్పేస్?ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా సురక్షితంగా భూమికి చేరుకున్నారు. ఈ సుదీర్ఘ నిరీక్షణ ఆమె మనోధైర్యానికి నిదర్శనంగా నిలిచింది. ప్రస్తుతం ఆమె భారత పర్యటనలో ఉన్నారు. తన తండ్రి స్వస్థలమైన గుజరాత్?లోని జూలాసన్ సందర్శనతో పాటు, ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తన అనుభవాలను పంచుకున్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఆమె 'ఆర్టెమిస్' వంటి భవిష్యత్తు మిషన్లకు సలహాదారుగా వ్యవహరించే అవకాశం ఉందని నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మాన్ పేర్కొన్నారు.

# విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. రైతు ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పంటల బీమా, మద్దతు ధరతోపాటు గ్రామీణ మౌలిక వసతు లను బలోపేతం చేస్తున్నా మన్నారు. సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని భరోసా ఇచ్చారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాలకు కేవలం పథకాలు ఇవ్వడమే కాకుండా, వారికి సమాన అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. ఈ ప్రాజెక్టులు సమయం లోపు పూర్తయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారు లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వ్యాఖ్యలు ఆశ్చర్యకరం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కేవలం కేంద్ర మంత్రి అజ్ఞానమా, లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బీజేపీకి ఉన్న చీకటి ఒప్పందాల ఫలితమా అని కేటీఆర్ తీవ్రంగా నిలదీశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా "సైట్ విజిట్" నిబంధనను ప్రవేశపెట్టి, తన బావమరిదికి టెండర్లు కట్టబెట్టిన విషయం తెలిసినా కేంద్ర బొగ్గు శాఖ మంత్రి మౌనం వహించడం వెనుక కారణాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో బొగ్గు గనుల టెండర్లలో భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, సింగరేణిలో 49 శాతం వాటా కలిగిన కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం చరిత్ర ఎప్పటికీ క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చర్యలు తీసుకోకపోవడం సింగరేణి సంస్థ గొంతు కోసినట్టేనని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో మైనస్ 20 శాతం వరకు తక్కువ ధరలకు ఖరారైన టెండర్లను రద్దు చేసి, కొత్త విధానాల పేరుతో సుమారు 10 శాతం ప్లస్ ధరలకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నా కేంద్ర మంత్రికి ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. లాభాల బాటలో నడిచిన సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే కుంభకోణాల కేంద్రంగా మార్చిందని విమర్శించారు.

కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిర్లక్ష్యం వల్లే సింగరేణి ఈ పరిస్థితికి చేరిందని పేర్కొన్న కేటీఆర్, ఈ స్కామ్?పై విచారణ జరపాలంటూ సింగరేణి కార్మికులు మోగించిన "జంగ్ సైరన్" రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే కాకుండా కేంద్ర ప్రభుత్వానికి కూడా హెచ్చరిక అని వ్యాఖ్యానించారు.

తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణిని కాంగ్రెస్, బీజేపీ పార్టీల కబంధ హస్తాల నుంచి కాపాడే వరకూ సింగరేణి కార్మికులతో కలిసి బీఆర?స్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీక 'ఇందిరమ్మ ఇల్లు'

- **ప్రజా హామీల అమలే మా ప్రజా పాలన**
- **ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, వేములవాడ:**



పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు అని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని ఇస్లాం నగర్?లో ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలతో శంకుస్థాపన నిర్వహించగా, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

అనంతరం వేములవాడ రూరల్ మండల పరిధిలోని 29 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని విమర్శించారు.

ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం చూపిస్తే తాము ఓట్లు అడగమని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేని గ్రామాన్ని తాము చూపిస్తామని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతోందని,ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులు తమ ఇల్లు తమ ఆత్మగౌరవానికి చిహ్నమని ఆనందంగా చెబుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు సన్న బియ్యం రేషన్ సరఫరా చేస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేస్తున్నామని, 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు జమ చేశామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేలుగా పెంచి రూ.9 వేల కోట్లు విడుదల చేశామని, రైతు బీమాకు రూ.3 వేల కోట్లు కేటాయించామని అన్నారు.

వేములవాడను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేయగా పనులు కొనసాగుతున్నాయని, పట్టణంలో రోడ్డు వెడల్పుకు రూ.47 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేశామని అన్నారు.

మున్సిపల్ శాఖ ద్వారా 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా రూ.4.20 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి రూ.1.40 కోట్లు, దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో అభివృద్ధి పనులకు రూ.35 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు.కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి కొనసాగుతోందని, అంబేద్కర్ భవన్, బీసీ, ఎస్టీ, క్రిస్టియన్ భవనాల నిర్మాణానికి ఒక్కోటి రూ.1.30 కోట్లు మంజూరు చేశామని అన్నారు. ముస్లింల షాదీ ఖానా అసంపూర్తి భవనానికి రూ.80 లక్షలు, మురుగు నీరు చెరువులో కలవకుండా నివారణకు రూ.10 కోట్ల పనులు, గంగమ్మ తల్లి ఆలయ మార్గంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరు చేశామని అన్నారు. వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# రాజన్న కోడెలను సంరక్షించాలి..



- **అర్హతలు ఉన్న వారికే 103 జతల జీవాల పంపిణీ.**
- **పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**
- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలోకి వచ్చాక స్కాములకే కాంగ్రెస్ పాలన పరిమితమైంది

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**బలగం టీవి, హైదరాబాద్**



కాంగ్రెస్ పాలనలో స్కీములు మాయమై స్కాములు మాత్రమే మిగిలాయి. సింగరేణి స్కామ్ పైన మంత్రులు తేలు కుట్టిన దొంగల్లా కనీసం మాట్లాడడం లేదు. ఒక్కో మంత్రి ఒక్కో దేశం పారిపోయాడు. ఈ దోపిడీపై సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలి. ఈ మొత్తం వ్యవహారానికి రాజకీయ బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్.సింగరేణిలో దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో భారీ దోపిడీ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల ముందు స్కీములు అంటూ ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చాక స్కాములకే కాంగ్రెస్ పాలన పరిమితమైందని విమర్శించారు. కోల్ బెల్ట్ నుంచి వచ్చిన ప్రజలు ఈ మోసాన్ని తప్పక గుర్తించాలని, సింగరేణి అంశమే కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని స్పష్టం చేశారు. ఈ అంశంపైన మొత్తం మంత్రులు తేలు కుట్టిన దొంగల్లా కనీసం మాట్లాడడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ఒక్కో మంత్రి ఒక్కో దేశం పారిపోయాడన్నారు. ఈ స్కాం బయటపడగానే కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క ఒకరిని మించి ఒకరు నటించారని, అయితే వారి మాటల మోసాలు స్కామ్?ను దాచి ఉంచలేవన్నారు.తెలంగాణ భవన్?లో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా జెడ్పీ వైస్ ఛైర్మన్ రాజిరెడ్డి, ఆయన అను చరులు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో స్కీములు మాయమై స్కాములు మాత్రమే మిగిలాయన్నారు.

# గోశాలల నిర్మాణానికి ప్రభుత్వ చర్యలు..

- **రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి.**
- **రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువన గిరి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్.**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

అధునాతన గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి తెలిపారు. అధునాతన పద్ధతుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, యాదాద్రి భువనగిరి లక్ష్మీనరసింహ స్వామి, ఆలయాలకు అనుబంధంగా గోశాలల నిర్మాణం తదితర అంశాలపై రాజన్న సిరిసిల్ల, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సెక్రటరీ ఇలంబర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన పద్ధతుల్లో గోశాలల నిర్మాణానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. జిల్లాల్లో గోశాలల నిర్మాణానికి 50 ఎకరాల భూమిని కలెక్టర్, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గుర్తించాలని సూచించారు. దానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, వివరాలు పంపించాలని ఆదేశించారు.

**స్థలం గుర్తించాం**

జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపెల్లి గ్రామంలో స్థలం గుర్తించామని, దానిని తాను పరిశీలించానని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలి..

- **రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2024--25కు సంబంధించి సీఎంఆర్ డెలివరీకి చివరి తేదీ 16-02-2026, రబీ సీజన్ 2024--25కు సంబంధించిన డెలివరీకి చివరి తేదీ 28-02-2026గా నిర్ణయించినట్లు తెలిపారు. సీఎంఆర్ లక్ష్యంపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత, రైస్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఘనంగా మార్కండేయ జయంతి..

- **పద్మశాలి సేవా సంఘానికి 200 భోజన ప్లేట్లు అందజేసిన.. రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ఎల్లారెడ్డిపేటలో శ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి తమ వంతు తోడ్పాటును అందించారు.శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం సభ్యులు, ప్రతినిధులకు రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి 200 భోజన ప్లేట్లను అందజేశారు. అంతకుముందు ఆయన ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తమ పిలుపు మేరకు స్పందించి విరాళం అందజేసిన గుండారపు కృష్ణారెడ్డి ని పద్మశాలి సేవా సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్, సంఘ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జనశక్తి పేరుతో బెదిరింపులకు గురిచ్ఛే డబ్బులు వసూలు చేసే ముఠా సభ్యుడు అరెస్ట్, రిమాండ్..

- **ఒక కంట్రీమేడ్ పిస్టోల్, ఒక ఎక్స్ట్రా మ్యాక్జిన్, 08 రౌండ్లు స్వాధీనం..**
- **వివరాలు వెల్లడించిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి.**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో జనశక్తి పేరుతో బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు వసూలు చేసే ముఠా సభ్యుడు అరెస్ట్, రిమాండ్. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్న నలుగురు నిందితులను (తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, వంజరి సురేందర్ ఏ విశ్వనాథ్ ఏ బాదం సూర్య ప్రకాష్ రెడ్డి, పయ్యావుల గోవర్ధన్) లను ఈనెల 07 వతేదీన అరెస్ట్ చేసి 9ఎంఎం పిస్టల్ స్వాధీనం చేసుకొని రిమాండ్ చేయడం జరిగింది. అట్టి కేసు దర్యాప్తులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఆర్మూడ్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన సుధాపల్లి సుధాకర్ తండ్రి బాజన్న, వయస్సు 50 సంవత్సరాలు ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామానికి చెందిన బోయిని దేవరాజు తండ్రి అగయ్య, వయసు 49 సం, నల్లగోండ జిల్లా, ఉట్కూర్ శాలి గౌరారం మండలం కి చెందిన దుబ్బ మధు తండ్రి అంజయ్య, వయస్సు 30 సంవత్సరాలు అను వారు పై నలుగురు నిందుతులతో సంబంధం పెట్టుకొని జనశక్తి పేరుతో డబ్బున్న వ్యక్తులను బెదిరింపుల గురి చేసి డబ్బులు వసూలు చేయడం, రియల్ ఎస్టేట్, భూమి వివాదంలో జోక్యం చేసుకొని వారిని బెదిరించడం ద్వారా డబ్బులు అధికంగా సంపాదించవచ్చని ప్లాన్ వేసుకోగా సూడపెల్లి సుధాకర్, బోయిని దేవరాజు ను ఈనెల 09 తేదీన అదుపులోకి తీసుకిని రిమాండ్ చేయడం జరిగిందని, దుబ్బా మధును ముస్తాబద్ మండలం రామలక్ష్మణపల్లి గ్రామంలో బుధవారం రోజు ఉదయం అదుపులోకి తీసుకొని అతని వద్ద ఒక కంట్రిమేడ్ పిస్టోల్, ఒక ఎక్స్ట్రా మ్యాక్జిన్, 08 రౌండ్లు స్వాధీనం చేసుకుని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, తంగలపల్లి ఎస్.ఐ ఉపేంద్రచారి, సిబ్బంది పాల్గొన్నారు.



# సారంపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేల రాజు పేర్కొన్నారు. సారంపల్లి గ్రామంలో బుధవారం పలువురు లబ్ధిదారులకు ?2,32,500 విలువైన సీఎంఆరచవతీతీచఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మునిగేల రాజు మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణే ఈ ప్రజా ప్రభుత్వం యొక్క తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. అనారోగ్య కారణాలతో ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో నేడు పేదవారు సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం పొందే వీలు కలిగిందని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామని నాయకులు వెల్లడించారు. తమకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, మరియు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల విభాగం అధ్యక్షుడు గుగిళ్ళ భారత్, ఉపసర్పంచ్ వంశీ, వార్డు మెంబర్ ఖాదర్, గడ్డమీది శ్రీనివాస్, హనీఫ్, జింక ఆనందం, కుమారస్వామి, అభిషేక్, అంజయ్య, కిషన్, వినీష్, సంతోష్, కరుణాకర్, శ్రీనివాస్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బీజేపీకే ఉంది

- **జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**
- **సిరిసిల్లలోనా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కేవలం భారతీయ జనతా పార్టీకి మాత్రమే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి స్పష్టం చేశారు. బుధవారం సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే నేడు మున్సిపాలిటీలు మనుగడ సాగిస్తున్నాయని పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి కేంద్రం అర్బన్ డెవలప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కింద 15 కోట్ల రూపాయలు కేటాయిస్తే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మూడు కోట్లు కలిపి తామే మంజూరు చేసినట్లుగా కలరింగ్ ఇస్తూ ప్రారంభోత్సవాలకు సిద్ధపడటం సిగ్గుచేటని విమర్శించారు. "సొమ్మొకరిది.. సోకొకడిది" అన్న చందంగా కాంగ్రెస్ తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

కేంద్రం అమృత్ స్కీం కింద సిరిసిల్ల మున్సిపాలిటీకి 104 కోట్లు మంజూరు చేస్తే, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన కంపెనీలకు టెండర్లు కట్టబెట్టేలా చేసిందని గోపి ఆరోపించారు. పట్టణ ప్రగతి కింద వచ్చే నిధులను కూడా అభివృద్ధికి కాకుండా సిబ్బంది జీతాలకు వాడుతున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. 14, 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చిన నిధుల ఖర్చుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరుతూ, రానున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి సిరిసిల్లను మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# అభిషేక్ శర్మ విధ్వంసం.. వరుణ్ మాయ

- కివీస్‌పై టీమిండియాకు 48 పరుగుల ఘన విజయం
- ఐదు టీ20ల సిరీస్‌లో 1--0 ఆధిక్యం



బలగం టీవీ, హైదరాబాద్

న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో భారత జట్టు శుభారంభం చేసింది. నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన తొలి టీ20లో టీమిండియా 48 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి సిరీస్‌లో 1--0 ఆధిక్యం సాధించింది. అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్, వరుణ్ చక్రవర్తి కట్టుదిట్టమైన బౌలింగ్‌తో భారత్‌కు సునాయస విజయం దక్కింది.



ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగుల భారీ స్కోరు సాధించింది. అభిషేక్ శర్మ 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్?లతో 84 పరుగులు చేసి కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 22 బంతుల్లో 32 పరుగులు చేయగా, రింకూ సింగ్ 20 బంతుల్లో 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ, కైల్ జెమీసన్ రెండేసి వికెట్లు తీశారు.

239 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఆరంభంలోనే దెబ్బతింది. తొలి ఓవర్‌లోనే డెవాన్ కాన్వే డకౌట్?గా వెనుదిరగగా, ఆ వెంటనే రచిన్ రవీంద్ర కూడా ఔటయ్యాడు. ఒక దశలో 1 పరుగుకే రెండు వికెట్లు కోల్పోయిన కివీస్‌ను గ్లెన్ ఫిలిప్స్ ఆదుకునే ప్రయత్నం చేశాడు. ఫిలిప్స్ 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 78 పరుగులు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.

భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 2/37, శివమ్ దూబె 2/28తో రాణించగా, అర్ష్?దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ తలో వికెట్ తీశారు. చివరికి న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులకే పరిమితమైంది. ఈ గెలుపుతో టీమిండియా సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది. రెండో టీ20 మ్యాచ్ శుక్రవారం రాయ్‌పూర్ వేదికగా జరగనుంది.



## ఇండోనేషియా మాస్టర్స్‌లో సింధు, శ్రీకాంత్ జోరు

- ప్రిక్వార్టర్స్‌కు తెలుగు షట్లర్లు అర్హత

బలగం టీవీ, జకార్తా

ఇండోనేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో తెలుగు షట్లర్లు పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్ విజయాలతో దూసుకెళ్లారు. తొలి రౌండ్ అడ్డంకులను అధిగమించిన వీరిద్దరూ ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించారు. ఇటీవల ముగిసిన ఇండియా ఓపెన్?లో నిరాశపరిచిన పీవీ సింధు ఈసారి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ఐదో సీడ్ మనామి సుయిజు (జపాన్?)పై 22–20, 21–18తో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు చేరుకుంది.

పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ హోరాహోరీ పోరులో జపాన్ షట్లర్ కొకి వతనబెను 21–15, 21–23, 24–22తో ఓడించి ప్రిక్వార్టర్స్ బెర్త్ ఖాయం చేసుకున్నాడు. మరో తెలుగు షట్లర్ లక్ష్యసేన్ తైవాన్?కు చెందిన వాంగ్ జు వీపై 21–13, 16–21, 21–14తో గెలుపొందాడు. అయితే సీనియర్? ఆటగాళ్లు కిరణ్? జార్జి 17–21, 14–21తో ఉబైదుల్లా (ఇండోనేషియా) చేతిలో, హెచ్?ఎస్? ప్రణయ్? 19–21, 11–21తో లీ జి జియా (మలేషియా) చేతిలో ఓటమిపాలయ్యారు. మహిళల సింగిల్స్?లో సింధుతో పాటు అన్మోల్? కూడా ముందంజ వేయగా, తన్వి శర్మ, ఆకర్షి కశ్యప్? తొలి రౌండ్‌కే నిష్క్రమించారు.

# బీసీబీకి ఐసీసీ షాక్



## టీ20 వరల్డ్‌కప్ వేదిక మార్పు అభ్యర్థన తిరస్కరణ

బలగం టీవీ, హైదరాబాద్

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు (బీసీబీ) అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నుంచి ఎదురుదెబ్బ తగిలింది. వచ్చే నెలలో భారత్?లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో తమ మ్యాచ్‌ల వేదికను మార్చాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. భారత్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లు, అధికారులు, మీడియా సిబ్బంది, అభిమానులకు భద్రతాపరమైన ముప్పు ఉందన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని ఐసీసీ స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపింది. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఐసీసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వేదిక మార్పుపై బీసీబీ చేసిన విజ్ఞప్తిని సమగ్రంగా పరిశీలించిన ఐసీసీ, భారత్‌లో మ్యాచ్‌లు జరగనున్న అన్ని వేదికల్లో భద్రతా పరిస్థితులను స్వయంగా సమీక్షించింది. ఈ సందర్భంగా బంగ్లాదేశ్? ఆటగాళ్లు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, అభిమానులకు ఎలాంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించింది.

భద్రతాపరమైన సమస్యలు లేనప్పటికీ వేదికలను మార్చితే భవిష్యత్‌లో ఇతర జట్ల నుంచీ కూడా ఇలాంటి ప్రతిపాదనలు రావచ్చని ఐసీసీ అభిప్రాయపడింది. ఇది అంతర్జాతీయ టోర్నీల నిర్వహణలో గందరగోళానికి దారితీస్తుందని పేర్కొంది. "ప్రస్తుత పరిస్థితుల్లో మ్యాచ్?ల వేదికలను మార్చడం వల్ల ఐసీసీ ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని, ప్రపంచ క్రికెట్? పాలక సంస్థ తటస్థతపై సందేహాలు తలెత్తే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది" అని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ అంశంపై బీసీబీ అధికారులతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపి, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర వివరాలు అందించినట్లు కూడా వెల్లడించింది.

ఇదిలా ఉండగా, భద్రతా కారణాలను ప్రస్తావిస్తూ టీ20 వరల్డ్?కప్? మ్యాచ్?లు ఆడేందుకు బంగ్లాదేశ్? జట్టు భారత్?కు రాదని ఇటీవల బీసీబీ ప్రకటించింది. తమ మ్యాచ్?ల వేదికను భారత్? నుంచి శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ కూడా రాసింది. అయితే టోర్నీ ప్రారంభానికి తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉండటంతో వేదికల మార్పు సాధ్యం కాదని ఐసీసీ స్పష్టం చేసింది. ఈ విషయంపై జనవరి 21లోగా స్పష్టత ఇవ్వాలని బీసీబీకి గడువు విధించింది. ఈ నేపథ్యంలోనే తాజా సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంది. కాగా, ఈ టీ20 వరల్డ్?కప్?కు భారత్?, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్? ప్రకారం బంగ్లాదేశ్? గ్రూప్? దశలో నాలుగు మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. ఇందులో మూడు మ్యాచ్?లు కోల్?కతా ఈడెన్? గార్డెన్స్?లో, మరో మ్యాచ్? ముంబయి వాంఖడే స్టేడియంలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్? తదుపరి నిర్ణయం ఏమిటన్నది ఆసక్తికరంగా మారింది.

## నేటి నుంచి ఉప్పల్‌లో హైదరాబాద్-ముంబై రంజీ సమరం

బలగం టీవీ, హైదరాబాద్

రంజీ ట్రోఫీ రెండో దశ పోరుకు రంగం సిద్ధమైంది. గురువారం నుంచి ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్? స్టేడియం వేదికగా హైదరాబాద్?, ముంబై జట్ల మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. ఎలైట్ గ్రూపు–డీలో ఉన్న ఈ రెండు జట్లు ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ జట్టు మూడు డ్రాలు, ఒక విజయం, ఒక ఓటమితో 13 పాయింట్లు సాధించి పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. మరోవైపు ముంబై జట్టు 24 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ సారథ్యంలో హైదరాబాద్ జట్టు బరిలోకి దిగనుండగా, తన్మయ్, రాహుల్ బ్యాటింగ్ విభాగంలో కీలకంగా నిలవనున్నారు. ముంబై బలమైన జట్టుతో రంగంలోకి దిగుతుండటంతో ఈ మ్యాచ్? ఆసక్తికరంగా మారనుంది.

## ఓటీటీలోకి 'గొల్ల రామవ్వ'

### పీవీ నరసింహారావు కథకు సిల్వర్ స్క్రీన్ రూపం

బలగం టీవీ, హైదరాబాద్




దివంగత భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు రచించిన ప్రముఖ కథ 'గొల్ల రామవ్వ' ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కృతం కానుంది. తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యంగా సాగే ఈ కథను ప్రముఖ రచయిత, నిర్మాత, దివంగత ముళ్లపూడి వెంకటరమణ కుమారుడు వర ముళ్లపూడి దర్శకత్వంలో తెరకెక్కించారు. "భయం పోయినప్పుడు ధైర్యం మొదలవుతుంది.. ప్రతిఘటన, ఆశ చుట్టూ తిరిగే శక్తివంతమైన కథ"గా రూపొందిన ఈ ప్రాజెక్ట్? ప్రముఖ ఓటీటీ ప్లాట్?ఫాం ఈటీవీ విన్?లో ఈ నెల 25 నుంచి స్ట్రీమింగ్? కానుంది. తెలుగు, హిందీ, మలయాళం, ఒడియా భాషల్లో విశేష గుర్తింపు పొందిన తళ్లూరి రామేశ్వరి ఈ చిత్రంలో గొల్ల రామవ్వ పాత్రలో నటించడంతో అంచనాలు భారీగా పెరిగాయి. రజాకార్ల దాష్టికానికి తెలంగాణ ప్రాంతం వణికిపోతున్న కాలంలో ఓ పల్లెలో జరిగే కథగా ఇది తెరకెక్కింది. కథాసుధ కార్యక్రమంలో భాగంగా రూపొందిన ఈ చిత్రానికి సుమారు 30 నిమిషాల రన్‌టైం ఉంది. సాయుధ పోరాట యోధుడిని రక్షించేందుకు గొల్ల రామవ్వ చేసిన త్యాగం, ఆమె ధైర్యసాహసాలే కథాంశంగా నిలుస్తాయి.ఈ ప్రాజెక్టుకు సాయి మధుకర్ సంగీతం అందించగా, అజహర్ షేక్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు.

# 'బోర్డర్ 2' నుంచి పవర్‌ఫుల్ ట్రైలర్ విడుదల

- రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు

బలగం టీవీ, హైదరాబాద్

సన్నీ డియోల్, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ వార్ డ్రామా 'బోర్డర్ 2' ప్రేక్షకుల్లో అంచనాలను మరింత పెంచుతోంది. రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తాజాగా 'ది బ్రేవ్స్ ఆఫ్ ది సాయిల్' పేరుతో కొత్త ట్రైలర్?ను చిత్రబృందం విడుదల చేసింది. భారత సైనికుల అసమాన త్యాగాలు, దేశభక్తిని హృదయాన్ని తాకేలా చూపించిన ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ సంగీత దర్శకుడు మిథూన్ స్వరాలు, సోనూ నిగమ్ గానం, మనోజ్ ముంతాషిర్ సాహిత్యం ఈ ట్రైలర్?కు అదనపు బలాన్ని చేకూర్చాయి. 1971 భారత్?--పాక్ యుద్ధ నేపథ్యంలో రూపొందుతున్న ఈ భారీ సీక్వెల్?లో సన్నీ డియోల్?తో పాటు వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ విభాగాలకు చెందిన వీర సైనికులుగా వీరి పాత్రలు రూపుదిద్దుకున్నాయి. ముఖ్యంగా నిజ జీవిత యుద్ధ వీరులు మేజర్ హోషియార్ సింగ్ దహియా, ఫ్లయింగ్




ఆఫీసర్ నిర్మల్ జిత్ సింగ్ సెఖోన్?ల సాహస గాథలను వెండితెరపై ఆవిష్కరించనున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 23, 2026న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ప్రారంభమైన అడ్వాన్స్ బుకింగ్స్‌లో కేవలం 48 గంటల్లోనే రికార్డు స్థాయిలో టికెట్లు అమ్ముడుపోవడం 'బోర్డర్? 2'పై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది.

## 'ఓం శాంతి శాంతి శాంతిః' విడుదల వాయిదా

బలగం టీవీ, హైదరాబాద్

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' విడుదల వాయిదా పడింది. మలయాళంలో సూపర్ హిట్‌గా నిలిచిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ముందుగా ప్రకటించిన షెడ్యూల్? ప్రకారం ఈ చిత్రం జనవరి 23న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల విడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. తాజా ప్రకటన మేరకు ఈ సినిమాను జనవరి 30న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు తెలిపింది. కొత్త విడుదల తేదీని తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రత్యేకంగా రూపొందించిన ఫన్నీ వీడియో ద్వారా అధికారికంగా ధృవీకరించారు.